

వేల్పూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు




ఒంటిపై కేసీఆర్ చిత్రంతో వీరాభిమాని..



దారులన్నీ సభ వైపే.. ప్రజా ఆశీర్వాద సభకు తరలివస్తున్న అశేష జనవాహిని




ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పక్కన మంత్రి, బీఆర్ఎస్ బాల్కొండ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి

వేదికపై రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు, సురేశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బిగాల గణేశ్ గుప్తా, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రమేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మార గంగారెడ్డి, మధుశేఖర్, రాజేశ్వర్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎండీ రాజేశ్వర్, బీఆర్ఎస్ నేతలు రాజారాం యాదవ్, కోటపాటి నర్సింహనాయుడు, బాల్కొండ ప్రజాప్రతినిధులు

# జనమే జనం..

# గులాబీ బలగం

**బాల్కొండ ప్రజా ఆశీర్వాద సభకు పోటెత్తిన జనం**

- సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న ప్రజలు
- వేల్పూర్‌కు వెల్లువెత్తిన ప్రజానీకం
- జై కేసీఆర్ నినాదాలతో మార్మోగిన సభా ప్రాంగణం
- డ్యాన్స్ చేసిన మంత్రి వేముల, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, జడ్పీ చైర్మన్
- అనుకరిస్తూ జైకొట్టిన ప్రజానీకం

**నిజామాబాద్** జిల్లా వేల్పూర్ మండలంలోని స్పైసెస్ పార్క్ వద్ద గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు బాల్కొండ ప్రజా బలగమంతా కదం తొక్కింది. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తండోపతండాలుగా వచ్చిన జనంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. సీఎం కేసీఆర్ కటౌట్లు, గులాబీ జెండాలు, కారు గుర్తులతో కూడిన ప్లకార్డులతో గులాబీమయమైంది. కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలతో దారులన్నీ నిండిపోయాయి. సువిశాలమైన స్థలం భారీగా తరలివచ్చిన ప్రజలతో జనసంద్రమైంది. సీఎం కేసీఆర్ ప్రసంగం, రాష్ట్ర మంత్రి వేముల చెప్పిన అభివృద్ధి మాటలను చక్కగా విన్నారు. ప్రతిస్పందనగా పెద్దఎత్తున చప్పట్లతో మద్దతు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బాల్కొండ నియోజకవర్గంలోని మోతె గ్రామ గొప్పతనాన్ని, ఈ గ్రామస్తులు చూపిన స్ఫూర్తిని గులాబీ దళపతి ఉటంకించడంతో ప్రజలంతా పులకించిపోయారు.



విక్టరీ సింబల్ చూపుతున్న సీఎం కేసీఆర్

ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి వేముల



వేదికపై రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు, సురేశ్ రెడ్డి, నిజామాబాద్ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు



**జననేతను చూసేందుకు..**

సభా ప్రాంగణం నిండిపోవడంతో బయట గోడ ఎక్కి కేసీఆర్‌ను చూస్తున్న మహిళలు



**దండు కదిలివస్తుంది..**

సభకు తరలివస్తున్న జనం

సీఎం కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతు పలుకుతున్న జనం




**డ్యాన్స్ చేసిన మంత్రి వేముల, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి..**

**ప్రజా ఆశీర్వాద** సభ ఆవరణలో కళాకారులు పాడిన గులాబీల జెండలే.. రామక్క.. అనే పాటకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, బీఆర్ఎస్ నేత రాజారాం యాదవ్ తదితరులు డ్యాన్స్ చేశారు. ప్రజాప్రతినిధులు డ్యాన్స్ చేయడంతో ప్రజలంతా వారిని అనుకరిస్తూ జై కొడుతూ డ్యాన్స్ చేయడంతో సభా ప్రాంగణం మొత్తం దద్దరిల్లింది.

సీఎం కేసీఆర్‌తో ఎంపీ సురేశ్ రెడ్డి మాటా మంతి..





జననేతకు జై కొడుతూ..



సార్ కటౌట్‌తో..



